# ప్రజాశక్తి

సోమవారం 22 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

## చిన్నారులకు పోలియో చుక్కలు: మంత్రి

**ప్రజాశక్తి-టంగుటూరు**

ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంత్రి డీఎస్ బీవీ స్వామి ఆదివారం ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు మంత్రి స్వామి వేశారు. పోలియో చుక్కలు వేయించి చిన్నారులను భవిష్యత్తులో పోలియో వ్యాధి బారిన పడకుండా

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి డోలా

కాపాడుదామని అన్నారు.

2లో

## మహమ్మారికి చెక్ పెడదాం

### రాజీవ్ గృహకల్పలో పిల్లలకు వ్యాక్సిన్ వేసిన కలెక్టర్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లాలో పిల్లలందరికీ రెండుచుక్కలు పోలియో వ్యాక్సిన్ వేయించి పోలియో మహమ్మారి నుంచి కాపాడాలని కలెక్టర్ పి రాజాబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు కలెక్టర్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సులోపు పిల్లలు 2లక్షల 44 వేల 112 మంది ఉన్నారని, పిల్లలందరికీ 100

పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ రాజాబాబు

శాతం పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.

2లో

## మినీ బైపాస్‌కు గ్రీన్ సిగ్నల్

- మంత్రి చొరవతో వేగంగా రోడ్డు నిర్మాణ పనులు
- చుట్టుపక్కల స్థలాలకు భారీ ధరలు
- పేదల గుడిసెలన్నీ ఖాళీ.. భారీ కట్టడాల జోలికి పోని వైనం

**ప్రజాశక్తి-అద్దంకి**

అద్దంకి పట్టణానికి మినీ బైపాస్ రోడ్డు ఒక తలమానికంగా ఉంటుంది. ఇప్పటికే మంత్రి చొరవతో సాగర్ కాలువ కట్టకు ఇరువైపులా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేయడానికి మట్టి పనులు ప్రారంభించారు. గత కొంతకాలం నుంచి సాగర్ కాలువ కట్టపై నివాసంగా ఉండే కుటుంబాల వారికి సింగరకొండ ప్రాంతంలో దాదాపు 55 కుటుంబాల వారికి స్థలాలను కేటాయించి పట్టాలు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందించారు. గుడిసెవాసులకు రూ.15,000 ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు. పేదలు ఎవరికి వారే ఇల్లను కూల్చుకుంటూ సామాన్లను టాక్టర్లపై ఇతర ప్రాంతాలకు తరలించుకుంటున్నారు. పార్టీ నాయకులు పేదలను ఒప్పించి రోడ్డు నిర్మాణాలకు ఇబ్బంది కలుగకుండా అధికారులు పార్టీ కార్యకర్తలు చర్యలు చేపట్టారు.

**పెద్దల జోలికి పోని అధికారులు..**

సాగర కాలువకట్టపై రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఇది ప్రజలకు ఉపయోగకరంగానే ఉంటుందని, అయితే మొదట కొలతలు వేసిన సమయంలో దాదాపుగా 70 అడుగుల రోడ్డు ఏర్పడుతుందని అంచనా వేశారు. ఆ కొలతలు తగ్గిపోయి ఏమి రోడ్డు నిర్మాణం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని పట్టణ ప్రజలు

తన ఇంటిని ఖాళీ చేస్తున్న మహిళ

చర్చించుకుంటున్నారు. భవనాలకు జోలికి పోని అధికారులను పేద ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రోడ్డు నిర్మాణం జరిగే సమయంలో ప్రహరీ గోడలు కొంతమేర పోయే అవకాశం ఉన్నా ఆదివారం మాత్రం వాటిని తప్పించి మరలా కొలతలు తీసినట్లుగా పేద ప్రజలు మాట్లాడుకుంటున్నారు. పేదలకు ఒక న్యాయము.. పెద్దలకు ఒక న్యాయమా? అని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పేదలు ఇల్లు ఖాళీలు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గుతుందని వారికి సమస్యను వివరించినట్లుగా సమాచారం. మీకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, సమస్యను పరిష్కరించడానికి తమ సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు విశ్వాసనీయ సమాచారం.

**రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరం..**

సాగరు కాలువ కట్టపై మినీ బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో ఖాళీ స్థలాలపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. ప్రధానంగా రోడ్డు ఉక్కు దగ్గరగా ఉండే స్థలాలు గతంలో సెంట్లు రూపంలో ధరలు పలుకుతుంటే ఇప్పుడు అడుగుల రూపంలో భారీ ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కొంతమంది ఆ ప్రాంతంలో స్థలాలు కొనుగోలు చేసి అమ్మకాలు జరిపినట్లు కూడా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ రోడ్డు నిర్మాణం పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు.

**రోడ్డు నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం..**

మినీ బైపాస్ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తయినట్లయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గే అవకాశం ఉందని

2లో

## తెలుగుదేశం పార్టీ కొత్త సారథులు

- జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా కఠారి నాగేశ్వరరావు

**ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో**

తెలుగుదేశం పార్టీలో జిల్లాకు కొత్త రథ సారథులు నియమితులయ్యారు. ముందుగా ఊహించినట్లుగానే పార్లమెంటు కమిటీ అధ్యక్షుడిగా కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఒంగోలు నగరానికి చెందిన కఠారి నాగేశ్వరరావు ఎంపికయ్యారు. అధినేత చంద్రబాబు ఆదివారం నాడు పార్టీ పార్లమెంటు కమిటీల అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించారు. అనేక తర్జనభర్జనల అనంతరం వీరిని ప్రకటించారు. పార్టీ కమిటీలకు ఎవరిని ఎంపికచేయాలనే దానిపై ఇటీవల పార్టీ నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. వీటిపై రాష్ట్రస్థాయిలోనూ చర్చించారు. కసరత్తు తుదిదశకు చేరుకుంది. దీంతో ఆదివారం నాడు అధినేత సిఎం చంద్రబాబు జాబితాను వెల్లడించారు.

అధ్యక్షుడిగా ఉగ్రనరసింహారెడ్డిపై తొలి నుంచీ ఏకాభిప్రాయం వచ్చింది. ఆయనే చర్చలో ఉన్నారు. పార్టీనేతలందరూ ఆమోదించారు. మంత్రి గొట్టిపాటికి సన్నిహితుడిగా ఉన్న ఆయనకు అందరూ అనివార్యంగా ఆమోదం తెలిపారు. త్వరలో మార్కాపురం జిల్లా కూడా ఏర్పాటు కానున్న నేపథ్యంలో అన్ని కోణాల్లో ఉగ్రనరసింహారెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించడం మంచిదనే అభిప్రాయానికి అధినేత కూడా వచ్చినట్లు

ఉగ్ర నరసింహారెడ్డి

కఠారి నాగేశ్వరరావు

సమాచారం. తొలుత కనిగిరి నుంచి కాంగ్రెసులో గెలిచిన ఉగ్ర నరసింహా రెడ్డి రాష్ట్రం విడిపోయాక కూడా కాంగ్రెసు నుంచే పోటీ చేశారు. తర్వాత 2019 ఎన్నికలలో తెలుగుదేశంలో చేరి పోటీ చేశారు. అప్పటి నుంచీ పార్టీ విధేయుడిగా కొనసాగారు. జిల్లా నేతలతోనూ సఖ్యతగా ఉన్నారు. అందరితో ఆప్యాయంగా ఉండే ఉగ్ర పార్టీ సమన్వయంతో నడిపిస్తారనే ఆశాభావం నేతల్లో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా కనిగిరి ప్రాంత నేతలకు పార్టీ అధ్యక్షుడిగా అవకాశం దక్కడం ఇటీవల కాలంలో రెండోసారి. గతంలో ఉగ్రనరసింహారెడ్డి చిన్నాయన సీనియర్ నేత ముక్కు కాశిరెడ్డి కూడా తెలుగుదేశం పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా కొంత కాలం పనిచేశారు. ఇపుడు ఎమ్మెల్యే ఉగ్రకు అవకాశం రావడం విశేషం. ఇక పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎట్టకేలకు కఠారి నాగేశ్వర రావును ప్రకటిం చారు. ఈయన పేరు విషయంలో నేతల మధ్య తర్జనభర్జన నడిచింది. జిల్లాకు చెందిన ఓ కీలకనేత కఠారి కాకుండా మరొకరి పేరును ప్రతిపాదించారు. దీనిపై పార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడితోనూ జిల్లా ముఖ్యనేతలు మంతనాలు జరిపారు. మార్పు చేయాలని చివరి వరకూ ప్రయత్నాలు చేసినట్లు సమాచారం.

అంతర్లీనంగా ఏం జరిగిందో తెలియదుగాని అధినేత చంద్రబాబు ప్రకటించిన జాబితాలో ఎటువంటి మార్పులూ లేవు. త్రిసభ్య కమిటీ ఎవరి పేర్లు సిఫార్సు చేసిందో వారికే అవకాశం ఇచ్చారని తెలిసింది. కఠారి నాగేశ్వరరావుకే ప్రధాన కార్యదర్శి పదవి దక్కింది. ఏదేమైనా ప్రధాన కార్యదర్శి విషయంపై నేతల మధ్య కొంత ఉత్కంఠ పరిస్థితి నడిచినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## రస్తా ఆక్రమణ.. ఆపై దందా

- మహిళా ఉద్యోగి వివాదాస్పద వైఖరి
- కంచె వేయడంతో నిలిచిన రాకపోకలు
- సాగుకు నోచని భూములు
- లబోదిబోమంటున్న రైతులు

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

రెవెన్యూ శాఖలో ఓ మహిళా ఉద్యోగి 'నేనే రాణి... నేనే మంత్రి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బాధ్యతగా ఉంటూ... ఆదర్శంగా నిలవాల్సిన ఆ ఉద్యోగిని పెడదారిలో నడుస్తున్నారు. ఆమె కొనుగోలు చేసిన సాగుభూమి ప్రాంతంలో రస్తాలను ఆక్రమిస్తూ దందాకు పాల్పడుతున్నారు. ఫలితంగా ఆమె కొనుగోలు చేసిన భూమికి అవతలి వైపున భూములు కలిగిన రైతులు సాగుకు నోచుకోలేకున్నారు. ఇదేమిటమ్మా అని ప్రశ్నించిన రైతులతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. అంటూ బెదిరింపులకు దిగడం ఆశ్చర్యం కలిగిస్తోంది!

రస్తా లేకుండా కంచె వేసిన పొలం (ఇన్‌సెట్‌లో) రైతు వెన్నా క్రిష్ణారెడ్డి

పెద్దారవీడు మండలంలోని కంభంపాడు రెవెన్యూ ఇలాఖాలో సర్వే నెంబరు 517, 519లో రెవెన్యూ శాఖలో ఆర్ఐగా పనిచేస్తున్న కనగాల వి లావణ్య కుమారి అనే మహిళా ఉద్యోగి ఎ॥ 6.03 సెంట్ల భూమిని 2021లో కంభంపాడు గ్రామానికి చెందిన వెన్నా అల్లూరి రెడ్డి, ఆయన భార్య లక్ష్మిదేవిల నుంచి 2021లో కొనుగోలు చేశారు. పైన పేర్కొన్న 517, 519 సర్వే నెంబర్లలో పరిధిలో ఆమె కొనుగోలు చేసిన భూమి అవతల వైపున మరి కొందరు వ్యక్తులకు చెందిన భూమి కొంత భూములు ఉన్నాయి. అందులో వెన్నా క్రిష్ణారెడ్డి అనే రైతుకు చెందిన ఎ॥ 3.03 సెం॥ భూమి ఉంది. ఆ భూములకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కొనుగోలు చేసిన భూమిలో నుంచి ప్లాన్ రస్తా ఉంది. ఈ రస్తా రెవెన్యూ రికార్డుల్లో సైతం ఉంది. ఇటీవల ఆమె కొనుగోలు చేసిన పొలానికి ఇనుప ముళ్లకంచె వేస్తూ... అవతలి వైపు రైతుల భూములకు వెళ్లే రస్తాను సైతం ఆక్రమించారు. ప్రస్తుతం ఇనుప కంచె వేయడంతో అవతలి వైపు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకుండాపోయింది. రైతు వెన్నా క్రిష్ణారెడ్డితో పాటు మరి కొందరు

2లో

# మహమ్మారికి చెక్ పెడదాం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో పోలియో వ్యాక్సిన్ మూడు రోజుల పాటు పిల్లలకి ఇవ్వనున్నామని తెలిపారు. ఈ నెల 21 ఆదివారం పోలియో దినం సందర్భంగా జిల్లాలోని అన్ని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్ వద్ద పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇవ్వడానికి చర్యలు తీసుకున్నామన్నారు. సోమ, మంగళ వారాలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో, పట్టణాల్లో ప్రతి ఇంటికివెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేస్తారని ఆయన చెప్పారు. ఒంగోలు రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చాలా బాగుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

**ఆరోగ్య కేంద్రం సందర్శన..**

రాజీవ్ గృహకల్ప అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రైవేట్ హాస్పిటల్‌కు దీటుగా ఉందని ఇక్కడి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ఇక్కడే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అన్నా కీర్తన, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-మార్కాపురం**

మార్కాపురం పట్టణంలోని కమల హైస్కూల్‌లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలను ఆ పాఠశాల డైరెక్టర్ పి.సింధు, ప్రిన్సిపల్ డాక్టర్ స్వరూప్ రంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అండర్-16 విభాగంలో పరుగు పందెం నిర్వహించారు. విజేతలు ఈ నెల 24వ తేదీన కాకినాడ జిల్లాలోని పెద్దాపురంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అథ్లెటిక్స్ కోచ్‌గా రాజు నాయక్ వ్యవహరించారు. ఫిజికల్ డైరెక్టర్లు ఎస్.రజనీస్, శ్రీకాంత్, సిద్ధు, శ్రీహర్ష, హరిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వినతులు స్వీకరణ

**ప్రజాశక్తి- టంగుటూరు**

టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ప్రజల నుంచి ఆదివారం వినతులు స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు : మంత్రి

(మొదటిపేజీ తరువాయి)

తల్లిదండ్రులు బాధ్యతగా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లాలో వంద శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పునాయుడుపాలెం సర్పంచి తల్లపనేని రవికుమార్, డిఎమ్‌హెచ్ఒటి వెంకటేశ్వర్లు, డిఐఒ కమలశ్రీ, డాక్టర్ బాలాజీ అశోక్, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.


## పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని త్రోవగుంట (గ్రామ కాపురస్తురాలైన (లేటు) బొచ్చు ప్రభాకరరావు గారి భార్య బొచ్చు కనకదుర్గ కుమారి, వయస్సు 62 సం॥లు, నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా తాలూకు సంతనూతలపాడు స.రి.ఆఫీసులో రిజిష్టరు కాబడిన డాక్యుమెంటు నెం.497/1997 రుగాగల ఒరిజినల్ దస్తావేజును నేను తేది.16-12-2025న త్రోవగుంట నుండి ఒంగోలుకు బస్‌లో వచ్చుచున్న క్రమములో మార్గం మధ్యలో దస్తావేజు నెం.497/1997 రు గల అట్టి యొక్క ఒరిజినల్ దస్తావేజు పోయినది. నేను సదరు డాక్యుమెంట్ గురించి వెతికినను కనిపించలేదు. కావున నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంటును గూర్చి ఈ పత్రికా ప్రకటన ఇవ్వడమైనది. సదరు డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియవరచవలసినదిగా కోరటమైనది. సదరు డాక్యుమెంటుపై యితరులు ఎవరైనా ఎట్టి క్లెయిమ్స్ చేసిన అట్టివి నా క్లయింటును బద్ధవరచబడవని రూఢీగా తెలుపడమైనది.

ఇట్లు **కొత్తపల్లి సురేష్,** అడ్వకేట్
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు. సెల్ : 9553226282



మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

**O.S.No. 1005/2021**

కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్
నెల్లూరు బస్టాండ్, ఒంగోలు,
రిప్రజంటెండ్ బై ఇట్స్ మేనేజర్ ..... వాది
మరియు
షేక్ ఫాతిమా మరొకరు ...ప్రతివాదులు

**To**
**D1**): Shaik Fathima
Wife of Musa Karimulla R/o.Door No.85, 9th lane, Peerlamanyam, Pernamitta village Santhanuthalapadu Mandal Prakasam District.

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా, కోర్టుద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున. కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసు పంపడమైనది. కావున మీరు 02-01-2026వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరుద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

**వాయిదాతేది-02-01-2026**

ఇట్లు
**బొడ్డు రామలింగం**
వాది తరపున న్యాయవాది
ఒంగోలు



**బహిరంగ ప్రకటన**

ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, ఉప్పుగుండూరు గ్రామ వాస్తవ్యురాలు శ్రీమతి తాటికొండ పుణ్యవతి, భర్త జాలా వరప్రసాద్ గారి సూచన మేరకు ఇందుమూలముగా యావన్మందికి ప్రజలకు తెలియజేయునది ఏమనగా అద్దంకి మండలం, గోపాలపురం గ్రామవాస్తవ్యురాలు శ్రీమతి రావిపాటి అనంతలక్ష్మి, భర్త హరిబాబు అనువారు మా క్లయింటు వద్ద నుండి 10-07-2025వ తేదిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి విక్రయ ఖరారు బయానా అగ్రిమెంటు పొందియుండి విక్రయ అగ్రిమెంటు తేది నుండి విక్రయాస్తిని స్వాధీన పరచమని కోరియుండుటయే గాక కాలపరిమితి లోపల విక్రయం చేయించుకొని యెడల అగ్రిమెంటు రద్దు అయి అడ్వాన్సు వదులుకోనేటట్లు ఒప్పదాలు అయి దరిమిలా అగ్రిమెంటు షరతులకు భిన్నంగా వ్యవహరించి నందువలన అగ్రిమెంటు రద్దుకాబడ నట్లుగా లిఖిత పూర్వకంగా తెలియపర్చినప్పటికీ సదరు విషయం మభ్యపెట్టి మా క్లయింటును నష్టపెట్టవలెననే దురుద్దేశ్యంతో ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో ఓ.యస్.నెం. 59/2025 నెంబరున దావా దాఖలు చేసియుండి సదరు దావాలో ఆస్తి లావాదేవీలు జరుపరాదని, చట్టపరమైన చర్య గైకొనబడునని ప్రకటన ఇచ్చియున్నారు. వాస్తవమునకు ఈ ఆస్తిపై ఎటువంటి నిషేధిత ఉత్తర్వులు లేవని, అగ్రిమెంటు షరతులు ఉల్లఘించినందువలన ఆమె పేరున ఉన్న అగ్రిమెంటు గతంలోనే రద్దు కాబడినదని దావాకి ముందే లిఖితపూర్వకంగా తెలియజేయబడినదిగా ఈ ప్రకటన ద్వారా తెలిపడమైనది.

**షెడ్యూలు**

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, కలవకూరు రెవిన్యూ గ్రామ సర్వేనెం. 369లో య. 3-88 సెంట్లు భూమికి హద్దులు:
**తూర్పు:** కోట పాపిరెడ్డి గారి భూమి
**దక్షిణం:** కోట ఓబులరెడ్డి వగైరాల భూమి
**పడమర:** బదుగు వెంకటేశ్వర్లు గారి భూమి
**ఉత్తరం:** డొంక
అద్దంకి,
తేది: 19-12-2025

ఇట్లు
కె. బ్రహ్మారెడ్డి,
న్యాయవాది,
ఒంగోలు.


# మినీ బైపాస్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే చెన్నై ప్రాంతం నుంచి హైదరాబాదుకు భారీ వాహనాలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నాయి. ఈ రద్దీని తగ్గించడానికి రేణింగవరం రోడ్డు నుంచి నేషనల్ సిక్స్‌టీన్ రోడ్డుకు వాహనాలు మళ్లించడానికి ఈ మినీ బైపాస్ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలుపుతున్నారు.

**మొదటిసారి వేసిన కొలతలకు ప్రస్తుత కొలతలకు భారీ వ్యత్యాసం..**

మినీ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అధికారులు మొదటిసారిగా కొలతలు వేశారు. అప్పుడు ప్రతి కట్టడంపై దాదాపు నిర్మాణం ధ్వంసం అవుతుందని గుర్తులు పెట్టారు. ఇప్పటికి నాలుగు సార్లు అధికారులు కొలతలు వేసి పేదలు మాత్రమే చిన్నపాటి రేకులు షెడ్లు వేసిన అటన్నిటిని పక్కాగా తొలగించారని సిఐడి నాయక్ తంగిరాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమస్యపై పేదలకు ఒక న్యాయమా పెద్దలకు ఒక న్యాయమా అని ఆయన అధికారులకు సమస్యను విన్నవించాలని తెలిపారు. గతంలో భారీ కట్టడాలు పోతాయని యజమానులు భయపడ్డారు. ఇప్పుడు వాటి జోలికి వెళ్లకపోవడంతో వారు ఆనందంగా ఉన్నారని పేదల మాత్రం నిరాస్తూ వెనుతిరిగారని ఆయన తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుంచి అక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని ముసలి ముతక పిల్లజల్ల కాపురాలు చేస్తున్నారు. అయితే ఈ మినీ బైపాస్ నిర్మాణం వల్ల పేదలు ఇల్లు ఖాళీ చేయవలసి వచ్చింది. అయితే ఒక్కొక్క గృహంలో మంచం దిగని ముసలోళ్లను మంచంపైనే ఉంచి రోడ్డుపైన పందుకో బెట్టారు. మరో గృహంలో చంటి పిల్లలతో పిల్లలను ఎత్తుకొని బయటికి వ,ఆక,నేజ , తర్వాత నగర పంచాయతీ వారు గృహాలను తొలగించారు.. పట్టణ అభివృద్ధి మాత్రం జరగాల్సిన విషయమే ఇప్పటికే పట్టణంలో దాదాపు ప్రజలు వేల సంఖ్యలో నివాసాలు ఉంటున్నారు. దీనికి తగ్గట్టుగానే వసతులు ప్రభుత్వాలు చూపాల్సిన అవసరం కూడా ఉంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక అడుగు ముందుకు వేసి అభివృద్ధి వైపు పయనిస్తున్నారని చెప్పవచ్చు.

# రస్తా ఆక్రమణ.. ఆపై దందా

(మొదటిపేజీ తరువాయి)

రైతులు తమ పొలాల్లోకి వెళ్లేందుకు అవకాశం కోల్పోయారు. ఈ ఏడాది రహదారి మూతపడటంతో సాగుకు అవకాశం దక్కలేదు. అక్కడ భూములన్నీ బీడుగా వదిలేశారు. తమకు రికార్డుల్లో రస్తాకు సంబంధించిన అన్ని హక్కులు ఉన్నాయని నిలదీయగా సదరు మహిళా ఉద్యోగి ఎదురుదాడికి దిగుతున్నారు. మీ దిక్కున్న చోట చెప్పుకోండి కానీ.. కంచె మాత్రం తొలగిస్తే కేసులు పెడతానని భయపెడుతున్నారు. చేసేదేమీ లేక రైతులు పెద్దారవీడు రెవెన్యూ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు స్పందించారు. కంచె వేయడం సరికాదని, రస్తా వదలాలని చెప్పినా ఆమె వినిపించుకోలేదు. అధికారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. రెవెన్యూ శాఖలో ఉన్నతాధి కారులు సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.


**మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**

**E.P.No.274/2019**
**O.S.No.340/2016**

కొండసింగు చెన్నకేశవులు ... డి. హెచ్.ఆర్
మరియు
కంది అంజిరెడ్డి (లేటు) వగైరాలు ... జె.డి.ఆర్

To
JDR No.2 : **కంది పద్మ, భర్త అంజిరెడ్డి**
డోర్ నెం. 216, విజయనగర్ కాలనీ, CRP క్వాటర్స్ డౌన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
JDR No.3 : **మారం ప్రియాంక, భర్త భాస్కర రెడ్డి**
గరికమిట్ట, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.
JDR No.4 : **సుష్మ పెద్దిరెడ్డి, భర్త హరి**
డోర్ నెం. 216, విజయనగర్ కాలనీ, CRP క్వాటర్స్ డౌన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టు ద్వారా, కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసు పంపడమైనది. కావున మీరు 29.12.2025వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేది :29.12.2025

ఇట్లు **బొడ్డు రామలింగం**
డి. హెచ్.ఆర్ తరపున న్యాయవాది, ఒంగోలు.



## జనరల్ నోటీసు

ప్రకాశం జిల్లా, పామూరు మండలం, పామూరు పట్టణ నివాసి అయిన **నెట్టూరి సుబ్బమ్మ, భర్త వెంకటేశ్వర్లు గారి** సూచనల మేరకు ఈ క్రింది విధంగా ప్రజలకు తెలియజేయడమైనది.

మా క్లయింటు దిగువ షెడ్యూలులో పేర్కొన్న ఆస్తిని, కొత్తపల్లి రమాదేవి గారి వద్ద నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం.1251/2018, తేది 14-03-2018, ఎస్.ఆర్.ఓ., కనిగిరి ద్వారా కొనుగోలు చేసి, స్వాధీనానుభవంలో ఉన్నారు. అదేవిధంగా, సదరు ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా, రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. **9263/2009**, తేది 15-07-2009, ఎస్.ఆర్.ఓ., కనిగిరి నుండి పొందబడినది. కానీ, పై లింకు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.**9263/2009** మా క్లయింటు తేది 23-01-2025న బొట్లగూడూరు నుండి పామూరు వెళ్తున్న సమయంలో ఆర్.టి.సి. బస్సులో పోయినది. ఈ విషయమై పామూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, తేది 26-01-2025న నాన్-ట్రేసింగ్ సర్టిఫికేట్ జారీ చేయబడినది. కావున, పై లింకు దస్తావేజును ఉపయోగించి ఎవరికైనా అగ్రిమెంట్లు, తనఖాలు, అమ్మకపు దస్తావేజులు లేదా ఇతర ఎలాంటి లావాదేవీలు సృష్టించిన యెడల, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

అదేవిధంగా, సదరు లింకు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల, దిగువ చిరునామాలో ఈ నోటీసు తేదీ నుండి **7 (ఏడు)** రోజులలోపు తెలియజేయవలసినదిగా కోరడమైనది. అనంతరం వచ్చే ఎలాంటి అభ్యంతరాలను మా క్లయింటును బద్ధపరచవని తెలియజేయడమైనది.

**షెడ్యూలు :** ప్రకాశం జిల్లా, కనిగిరి మండలం, కనిగిరి యస్.డి., పామూరు గ్రామ పంచాయతీ, పామూరు గ్రామంలో 1. కోరుమెట్ల సర్వే నెం.186/1 యం.0-26 సెంట్లు గల పూరా నెంబరు భూమిన్నీ, 2. కోరుమెట్ల సర్వే నెం.186/2 యం.0-60 సెంట్లు గల పూరా నెంబరు భూమిన్నీ, 3. కోరుమెట్ల సర్వే నెం.186/5 యం.0-68 సెంట్లు గల పూరా నెంబరు భూమిలో వ్యష్టి న య.0-30 సెంట్ల భూమిన్నీ వెరసి మూడు సర్వే నెంబర్ల విస్తీర్ణం య 1-16 సెంట్లు గల ఏకప్రదేశము గల వ్యవసాయ భూమిలో విస్తరించిన లే అవుట్ ప్లాన్ దాఖలా నెం.5రు ప్లాటుకు హద్దులు : **తూర్పు : రోడ్డు, దక్షిణం :** నెం.4 **ప్లాటు, పడమర:** రోడ్డు, **ఉత్తరం :** నెం.6 ప్లాటు

ఈ హద్దులోని తూర్పు పడమర అ 40-0 లు లేక 12.18 మీటర్లు ఉత్తర దక్షిణం అ 15-0 లు లేక 4.52 మీటర్లు గల 66.66 చ.గ. లేక 55.79 చ.మీ.లు ఖాళీ స్థలమునందు పూర్తి హక్కులున్ను మామూలు దార్లు వగైరా సర్వ ఈజ్‌మెంట్ హక్కులున్ను ఇందలి జలతరు నిధి నిక్షేపాలతో సహా.

ఒంగోలు తేది : 20-12-2025

సం: **గల్లా గాంధీ,** అడ్వకేట్, నోటరీ
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు. సెల్ 9390510665



**బహిరంగ ప్రకటన**

బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, వలపర్ల గ్రామ కాపురస్తుడు గొల్లపూడి వెంకటేశ్వరరావు, తండ్రి కోటేశ్వరరావు గారి సూచన మేరకు ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా అద్దంకి మండలం, గోపాలపురం గ్రామ వాస్తవ్యురాలు శ్రీమతి రావిపాటి అనంతలక్ష్మి, భర్త హరిబాబు అనువారు మా క్లయింటు వద్ద నుండి 10-07-2025వ తేదీన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి విక్రయ ఖరారు బయానా అగ్రిమెంటు పొందియుండి విక్రయ అగ్రిమెంటు తేది నుండి విక్రయాస్తిని స్వాధీనపరచమని కోరియుండుటయే గాక కాలపరిమితి లోపల విక్రయ అగ్రిమెంటు తేది నుండి విక్రయాస్తిని స్వాధీనపరచమని కోరియుండు టయే గాక కాలపరిమితి లోపల విక్రయం షరతులకు భిన్నంగా వ్యవహరించినందువలన అగ్రిమెంటు రద్దుకాబడినట్లుగా లిఖితపూర్వకంగా తెలియపర్చి నప్పటికీ సదరు విషయం మభ్యపెట్టి మా క్లయింటును నష్టపెట్టవలెనని దురుద్దేశ్యంతో అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.ఎస్.నెం. 19/2025 నెంబరున దావా దాఖలు చేసియుండి సదరు దావాలో ఆస్తి అమ్మకమునకు సంబంధించి ఎటువంటి నిలుపుదల ఉత్తర్వులు లేకపోయిననూ ఎవ్వరూ ఈ ఆస్తి గురించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, చట్టపరమైన చర్య గైకొనబడునని ప్రకటన ఇచ్చియున్నారు. వాస్తవమునకు ఈ ఆస్తిపై ఎటువంటి నిషేధిత ఉత్తర్వులు లేవని, అగ్రిమెంటు షరతులు ఉల్లంఘించినందున ఆమె పేరున ఉన్న అగ్రిమెంటు గతంలోనే రద్దుకాబడినదని దావాకి ముందే లిఖితపూర్వకంగా తెలియజేయబడినదిగా ఈ ప్రకటన ద్వారా తెలుపడమైనది.

**షెడ్యూలు**

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, కలవకూరు రెవిన్యూ గ్రామ సర్వేనెం. 341లో య.0-92 సెంట్లు సర్వేనెం. 370/1 రూలో య.0-75 సెంట్లు, సర్వేనెం. 370/2 రూలో య. 0-60 సెంట్లు మూడు నెంబర్లులో ఏక ప్రదేశముగా లగ య. 2-27 సెంట్లు భూమికి హద్దులు:
**తూర్పు:** చావల వెంకటేశ్వర్లు వగైరాల భూమి
**దక్షిణం:** కోట ఓబులరెడ్డి వగైరాల భూమి
**పడమర:** కోట పాపిరెడ్డి వగైరాల భూమి
**ఉత్తరం:** డొంక
అద్దంకి
తేది: 15-12-2025

ఇట్లు
డి. హయగ్రీవాచారి,
న్యాయవాది, అద్దంకి.



**బహిరంగ ప్రకటన**

బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, వలపర్ల గ్రామ కాపురస్తుడు మువ్వల ఆదినారాయణ, తండ్రి నాగేంద్రరావు గారి సూచన మేరకు ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా అద్దంకి మండలం, గోపాలపురం గ్రామ వాస్తవ్యురాలు శ్రీమతి రావిపాటి అనంతలక్ష్మి, భర్త హరిబాబు అనువారు మా క్లయింటు వద్ద నుండి 10-07-2025వ తేదీన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి విక్రయ ఖరారు బయానా అగ్రిమెంటు పొందియుండి విక్రయ అగ్రిమెంటు తేది నుండి విక్రయాస్తిని స్వాధీనపరచమని కోరియుండుటయే గాక కాలపరిమితి లోపల విక్రయ అగ్రిమెంటు తేది నుండి విక్రయాస్తిని స్వాధీనపరచమని కోరియుండుటయే గాక కాలపరిమితి లోపల విక్రయం షరతులకు భిన్నంగా వ్యవహరించినందువలన అగ్రిమెంటు రద్దుకాబడినట్లుగా లిఖితపూర్వకంగా తెలియపర్చి నప్పటికీ సదరు విషయం మభ్యపెట్టి మా క్లయింటును నష్టపెట్టవలెనని దురుద్దేశ్యంతో అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.ఎస్.నెం. 22/2025 నెంబరున దావా దాఖలు చేసియుండి సదరు దావాలో ఆస్తి గురించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని చట్టపరమైన చర్య గైకొనబడునని ప్రకటన ఇచ్చియున్నారు.

వాస్తవమునకు ఈ ఆస్తిపై ఎటువంటి నిషేధిత ఉత్తర్వులు లేవని, అగ్రిమెంటు షరతులు ఉల్లంఘించి నందున ఆమె పేరున ఉన్న అగ్రిమెంటు గతంలోనే రద్దుకాబడినదని దావాకి ముందే లిఖితపూర్వకముగా తెలియజేయబడినదిగా ఈ ప్రకటన ద్వారా తెలుపడమైనది.

**షెడ్యూలు**

బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, కలవకూరు రెవిన్యూ గ్రామ సర్వేనెం. 341లో య.3-88లో య. 3-88 సెంట్లు సర్వే నెం. 341/ఏ1 రులో య.1-67 సెంట్లు, సర్వేనెం. 345 రులో య. 1-12 సెంట్లు, సర్వే నెం. 370/1లో య.0.46 సెంట్లు, సర్వేనెం. 370/2లో య.1-70 సెంట్లు మొత్తం విస్తీర్ణం య. 8-83 సెంట్లుకు

**హద్దులు**
**తూర్పు:** మాగం రంగమ్మ వగైరాల భూమి
**దక్షిణం:** యర్రాకుల వెంకటేశ్వర్లు వగైరాల భూమి
**పడమర:** లచ్చిబోయిన గోవిందు వగైరాల భూమి
**ఉత్తరం:** చావలి వెంకటేశ్వర్లు వగైరాల భూమి
అద్దంకి
తేది: 19-12-2025

ఇట్లు
డి. హయగ్రీవాచారి,
న్యాయవాది, అద్దంకి.

# జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి- పెద్దదోర్నాల**

స్థానిక ఏపీ టూరిజం కార్యాలయంలో మాజీ మంత్రి పేర్ని నాని, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి యూత్ అధ్యక్షుడు గోలమారు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, యువత అధ్యక్షుడు గొలమారు రాజశేఖర్ రెడ్డి, జంకె సుబ్బారెడ్డి, భూపాల్ రెడ్డి, జోగి వెంకటనారాయణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైసిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.

**పొన్నలూరు :** జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆది మూలపు సురేష్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండ బత్తిన మాధవరావు, వైసిపి నాయకులు పిల్లి తిరుపతిరెడ్డి, గడ్డం మాల్యాద్రి, జ్యేష్ట వేణు, పి.బాలకోటిరెడ్డి, వంశీ కష్ణ,పల నాటి వెంకటేశ్వర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

**పొదిలి :** నగర పంచాయతీ పరిధిలోని బుచ్చన పాలెం గ్రామంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ, డాక్టర్స్ విభాగం కార్యదర్శి డాక్టర్ యర్రం రెడ్డి వెంకట రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మల్లెల ఏబు పాల్గొన్నారు. వైసిపి మండల కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏలూరు, ఉప్పలపాడు గ్రామాలలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకుల దోర్నాల వరలక్ష్మి పాల్గొన్నారు.

**మద్దిపాడు :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిం సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున

జరుగుమల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి సురేష్

పెద్దదోర్నాలలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పేర్ని నాని

కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల మండల కన్వీనర్ మండవ అప్పారావు, నాగులుప్పలపాడు మండల కన్వీనర్. పి. శ్రీమన్నారాయణ, మద్దిపాడు ఎంపిపి వి. అరుణ కోటిరెడ్డి, నాగులప్పలపాడు ఎంపిపి ఎన్. అంజమ్మ, కష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐ.పిచ్చి రెడ్డి, మారెళ్ళ బంగారు బాబు, వైసిపి రాష్ట్ర నాయకులు కె. సుధాకర్ రావు, ఎస్. రమణమ్మ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజవాడ శ్రీరామమూర్తి, ఘడియపూడి సర్పంచి రామాంజనేయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**మార్కాపురం :** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గడియారం స్తంభం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా వెంకటరాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ షేక్ సలీం, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైసిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, బట్టగిరి తిరుపతిరెడ్డి, డాక్టర్ షేక్ మక్బుల్‌బాష, ధర్మానాయక్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైసిపి స్థానిక నాయకులు సయ్యద్ గఫూర్, బొగ్గరపు శేషయ్య, గొలమారి సత్యనారాయణరెడ్డి, గొలమారి శివారెడ్డి, రోజ్ లిడియా, దుర్గా కుమారి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

**పెద్దారవీడు :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైసిపి మండల అధ్యక్షుడు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య, జడ్‌పిటిసి యేర్వ చలమారెడ్డి, వైసిపి మండల నాయకుడు యేర్వ శేషశయనారెడ్డి, పెద్దారవీడు సర్పంచి దుగ్గెం చెన్నమ్మ, ఎంపిటిసి గొట్టం రాజనారాయణమ్మ-వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

**కొండపి :** మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి మండల

మార్కాపురంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కన్వీనర్ బచ్చుల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ క్యాక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, భువనగిరి సత్యనారాయణ, ఎంపిపిలు రావులపల్లి కోటరాజు, వేముల ప్రసాద్, వైసిపి నాయకులు గొట్టిపాటి మురళి, మండవ మాల కొండయ్య, యామవరపు వీర వసంతరావు,మోపర్తి నారాయణ,మా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఆళ్ల శ్రీనివాసరెడ్డి, చిన్నబ్బి, సుబ్బయ్య, సుల్తాన్, కొర్నేలు, నజీర్, వర్ల కోటేశ్వరరావు, శ్రీహరి పాల్గొన్నారు.

**శింగరాయకొండ :** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, షేక్ కరీమ్ షేక్ అబ్దుల్లా, చుక్కా కిరణ్ కుమార్, గాలి బుజ్జి. యనమల మాధవి. చొప్పర వెంకన్న, ఆరేటి లక్ష్మీనారాయణ, పాలూరి శ్రీనివాసులు రెడ్డి, కొల్లూరి సాయి కోటి యాదవ్. రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యర్రగొండపాలెం :** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలోలని రోగులకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, నాయకులు జబివుల్లా, పబ్బిశెట్టి శ్రీను, హారిబాబు నాయక్ పాల్గొన్నారు.

**జరుగుమల్లి :** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కొమ్మాలపాటి మదన మనోహరరావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జి.మస్తాన్ సాహెబ్, మెడబలిమి మాలకొండయ్య కోలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - గిద్దలూరు**

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణబాబు, ప్రభుత్వ వైద్యులు మానస, శ్రీధర్ రెడ్డి, ఎంఇఒ నాగభూషణ్ రెడ్డి, టిడిపి నాయకులు నంది శ్రీనివాసులు, పల్లె శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి, గిద్దలూరు మద్దులేటి, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి,దిలీప్, అశోక్, రాఘువేంద్ర పాల్గొన్నారు.

**యర్రగొండపాలెం :** పల్స్ పోలియో సందర్భంగా టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, శనగ నారాయణ రెడ్డి, సర్పంచి మంత్రు నాయక్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్, తోట మహేష్ నాయుడు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

**కొమరోలు :** పల్స్‌పోలియో సందర్భంగా మండల

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

పరిధిలోని తాటిచెర్ల మోటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టిడిపి మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది , కూటమి నాయకులు, పాల్గొన్నారు.

**తర్లుపాడు :** పల్స్‌పోలియో సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమలో తర్లుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరీష్, సామాజిక కార్యకర్త, జగన్నాథపురం పాల్గొన్నారు.

**పొన్నలూరు :** పల్స్‌పోలియో సందర్భంగా చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు. :ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కష్ణ చైతన్య, ఎంపిడిఒ డాక్టర్ సుజాత, వైధ్యాధికారులు రవికిరణ్, మల్లికార్జునరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**శింగరాయకొండ :** పల్స్‌పోలియో సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పాకల పల్లెపాలెంలోని పల్స్ పోలియో బూత్ ను జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. పోలీయో చుక్కల వేసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సన్నె బోయిన శ్రీనివాసులు నాయుడు. లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషగిరి, జనసేన పార్టీ అధ్యక్షుడు రాజేష్. ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీనివాసులు, టిడిపి నాయకులు కూనపురెడ్డి సుబ్బారావు, షేక్ అజీమ్ స్వాంతన సేవా సమితి డైరెక్టర్ జయకుమార్, డాక్టర్ దిరేంధర్, డాక్టర్ వంశీధర్. డాక్టర్ రవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పీరయ్య. ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ. కళ్యాణి రాజమ్మ సుభాకర్ పాల్గొన్నారు.

## సముద్ర స్నానానికి వెళ్లి విద్యార్థి మృతి

**ప్రజాశక్తి- కొత్తపట్నం**

సముద్ర స్నానం చేస్తూ అలల తాకిడికి కొట్టుకు పోయిన ఘటనలో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మడనూరు బీచ్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. ఒంగోలు పేస్ కాలేజీ కి చెందిన కొమరి హర్ష సాయి (18), మరో ఎనిమిది మంది విద్యార్థులు కలిసి సముద్రం వద్దకు వెళ్లారు. స్నానంలో చేసేందుకు ఆరుగురు విద్యార్థులకు నీటిలో దిగారు. స్నానం చేస్తున్న సమయంలో హర్షసాయి అలలు తాకిడికి నీటిలో కొట్టుకుపోయాడు. ఉపిరి అందక మృతిచెందాడు. మిగతా విద్యార్థులు భయంతో ఒడ్డుకు పరుగులు తీశారు. కొద్ది సేప్పటి తర్వాత మృతదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎస్ఐ వేముల సుధాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్టిల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

## గంజాయి స్వాధీనం

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

బొకారో ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 6.700 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టాస్కోర్స్ పోలీసులు మరియు ఈగల్ టీం ఒంగోలులో శనివారం రాత్రి బొకోరా ఎక్స్రెస్ రైలు ఎక్కారు. శింగరాయకొండ వరకూ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 6.700 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను విచారించి గౌవరవ్ కుమార్, సవరమ్ లాం అనే వారిని నిందితులుగా నిర్ధారించారు. అనంతరం జిఆర్‌పి పోలీసులకు నిందితులను అప్పగించారు. ఈ కార్యక్రమంలో టాస్కఫోర్స్ సిఐ యు.సుధాకర్, ఎస్ఐలు సుదర్శన్, చెంచయ్య, శివరామయ్య, జిఆర్‌పి ఎస్ఐ కె.మధుసూదన్‌రావు, ఎఎస్ఐ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్‌గా 'సూరె సురేంద్ర'

**ప్రజాశక్తి-మార్కాపురం**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 'వి207ఎ' జిల్లా గవర్నర్‌గా మార్కాపురం పట్టణానికి చెందిన సూరే సురేంద్ర నియమితులయ్యారు. 2026వ సంవత్సరానికి గానూ ఈ నియామకం జరిగింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సురేంద్ర ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా సూరె సురేంద్రను పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు.

## అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు పంపిణీ

**ప్రజాశక్తి-దర్శి**

మహిళల ఆరోగ్యం, అభివృద్ధి. సంక్షేమం కూటమి ప్రభుత్వం ధ్యేయమని టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు 5జీ స్మార్ట్‌ఫోన్లు ఆదివారం అందజేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మహిళల భద్రత మహిళల ఆరోగ్యమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామ కోటేశ్వరరావు

## పంటలకు మద్దతు ధర ఇవ్వాలి

**ప్రజాశక్తి - ఇంకొల్లు**

రైతులు పండించిన పంటలకు మద్దతు ధర రాక నష్టపోతు న్నారని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె రామకోటేశ్వ రరావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అపరాలు పండించేందుకు ప్రోత్సాహకం ప్రకటించినప్పటికీ రైతులు అమ్ముకోలేక సతమతం అవుతు న్నారని అన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ఆరోపించారు. విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. జనవరి 29, 30, 31 తేదీల్లో గుంటూరు లో రైతు సంఘం జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి ఆనెం ఆదియ అధ్యక్షత వహిం చారు. గోవిందరెడ్డి, సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, మాదాల అంజయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

**ప్రజాశక్తి - పామూరు**

ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని జెవివి నాయకులు వి మాలకొండారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఎం సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ నుండి మినాయింపు చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యం కల్పించా లని కోరారు. 12వ పిఆర్సి కమిటీ నియమించి ఐఆర్ ప్రకటించాలని, బోధనేతర పనులు తొలగించి యాప్ భారం తగ్గించాలని అన్నారు. సమావేశంలో యుటిఎఫ్ నాయకులు బి మల్లికార్జున, కె నాగరాజు, కె వెంకటేశ్వర్లు, పి నరసింహ రావు, ఎన్ వీరబ్రహ్మం, పి తిరుపతిరెడ్డి, ఎం శ్రీనివాసరాజు, ఎం రామారావు, గల్లా చెన్నయ్య, వెంకటరామయ్య, షేక్ పాదుషా, జె వెంకట్రావు పాల్గొన్నారు.


మాలకొండ స్వామి దంపతులను సత్కరిస్తున్న ఉగ్ర

## నిబద్ధత కలిగిన వ్యక్తి మాలకొండ స్వామి

**ప్రజాశక్తి - కనిగిరి**

ఉపాధ్యాయుడు చెరుకూరి మాలకొండ స్వామి నిబద్ధత కలిగిన వ్యక్తని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు. మండలంలోని తమ్మకుంట జడ్పీ ఉన్నత పాఠశాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన చెరుకూరి మాలకొండ స్వామి దంపతులను పాఠశాల ప్రాంగణంలో ఆదివారం సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంఈఓలు యు నారాయణరెడ్డి, సంజీవ్, రాచగుండ్ల శ్రీనివాసాచారి, డి రామిరెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కె విజయలక్ష్మి, తమ్మగుంట మాజీ హెచ్ఎం ప్రభాకర్, ఎస్ఎంసి చైర్మన్ కళావతి, వైస్ చైర్మన్ శివ, దద్దాల శ్రీనివాసులు, నజీర్ బాషా, శివకాశయ్య, పొట్టేల మాలకొండ య్య, తమ్ము వెంకటేశ్వర్లు, దొడ్డ తిరుపతిరెడ్డి, టిడిపి నాయకులు నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు గంగయ్య, నారబోయిన వెంకటేశ్వర్లు, ఓబన్న, రామన్న, రామకృష్ణ, చెరుకూరి నరసింహారావు పాల్గొన్నారు.

## వ్యవసాయ ప్రదర్శన క్షేత్రం

**ప్రజాశక్తి - బల్లికురవ**

మండలంలోని కొప్పెరపాడులో ఆత్మ సౌజన్యంతో వరిలో రైతులు 'భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు అందించే విధానంపై' ప్రదర్శన క్షేత్రంలో వివరించారు. ఎఒ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరి ఆఖరి దమ్ములో జింక్ సల్ఫేట్ వేసుకుని కలియదున్నడం వలన జింక్ లోపాలు రాకుండా అరికట్టవచ్చని అన్నారు. చెన్నకేశవులు ఉన్నారు.

# సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి

**ప్రజాశక్తి - బాపట్ల**

సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగు తున్న సందర్భంగా జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో వన్ కే రన్ నిర్వహించారు. చీలు రోడ్డు నుండి పాత బస్టాండ్ వరకు రన్ చేశారు. ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు జెండా ఊపి రన్ ప్రారంభించారు. పాత బస్టాండ్ వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారి విశాఖపట్నంలో సభలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మహాసభలు అన్ని రాష్ట్రాల నుండి 2వేల మందిపైగా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలు ముగింపు సందర్భంగా 4న మహా ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందన్నారు. సిఐటియు నాయకులు బి తిరుమలరెడ్డి, కె శరత్, ఓ లక్ష్మణ్, నిరంజన్, ఎం బుచ్చిరాజు, నాని పాల్గొన్నారు.

బాపట్లలో వన్ కే రన్ ర్యాలీ దృశ్యం

# ఖోఖోలో ప్రకాశం బాలురకు ప్రథమ స్థానం

**ప్రజాశక్తి - పంగులూరు**

గత మూడు రోజులుగా మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లో ఎస్ఆర్ఆర్ ఖో ఖో అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి 44వ జూనియర్ బాల, బాలికల ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో ప్రకాశం బాలుర జట్టు, బాలికల విభాగంలో చిత్తూరు బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచాయి. బాలుర విభాగంలో కృష్ణ జట్టు ద్వితీయ, విశాఖపట్నం, విశాఖ జట్టు తృతీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో శ్రీకాకుళం జట్టు ద్వితీయ, విజయనగరం, ప్రకాశం సంయుక్త జట్టు తృతీయ స్థానం సాధించాయి. కార్యక్రమంలో ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, కార్యదర్శి కె హనుమంతరావు, యూనియన్ బ్యాంక్ అసోసియేషన్ సెక్రటరీ రాజేష్ ఖన్నా, ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మేకల సీతారాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వి రఘుబాబు, రోటరీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయిని రామారావు, టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు పాల్గొన్నారు.

మొదటి బహుమతి సాధించిన చిత్తూరు క్రీడాకారులు

# 'ఉగ్ర' నియామకంతో టిడిపి శ్రేణుల సంబరాలు

**ప్రజాశక్తి - కనిగిరి**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం అధ్యక్షులుగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని నియమించిన సందర్భం గా తెలుగుదేశం శ్రేణులు ఆనందోత్స ర్యాలీ నిర్వహిం చారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయు డు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ కేక్ కట్ చేసి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో అమరావతి మైదానం, పామూరు బస్టాండ్ వరకు బాణాసంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. 'థ్యాంక్యూ సీబీఎన్ సార్', 'థ్యాంక్యూ లోకేష్ సార్', 'కాంగ్రాట్స్ ఉగ్ర సార్' అంటూ నినాదాలతో హోరెత్తిం చారు. పార్టీ బలోపేతానికి ఉగ్రనరసింహారెడ్డి నియా మకం కీలకమని, సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కొండ కృష్టారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, ఎంపిపి దంతులూరి ప్రకాశం, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, బజాజ్ ఓబులరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, గంజిగుంట శ్రీనివాసులు, ముచ్చుమారి చెంచిరెడ్డి, బుల్ల బాలబాబు, గుడిపాటి ఖాదర్, బి రామ సుబ్బారెడ్డి, ఉండేలా శ్రీనివాసరెడ్డి, ఐవి నారాయణ, పాతూరు నాగ, కొల్లూరి శ్రీనివాసులు, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, తమ్మినేని సురేందరరెడ్డి, సుదరపాటి సుబ్బయ్య, కొంగలేటి సూర్యనారాయణ రెడ్డి, అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి శ్రేణులు

## టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులుగా సలగల రాజశేఖర్, రాఘవ

**ప్రజాశక్తి - మార్టూరు**

తెలుగుదేశం బాపట్ల లోక్ సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సలగల రాజశేఖర్ బాబు, నక్కల రాఘవ నియమితులైె నట్లు టిడిపి జాతీయ అధ్యక్షు లు, సిఎం చంద్రబాబు ఆది వారం ప్రకటించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు నియా మకం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. లోక్‌సభ పరిధిలో టీడీపీని మరింత బలోపేతం చేయడంలో వీరి ఎంపిక కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గం నుంచి రాఘవకు సముచిత స్థానం లభించిందని పేర్కొన్నా రు. చిన్నగంజాం మండలం కడవకుదురుకు చెందిన రాఘవ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్నారు.

ఎస్ రాజశేఖర్

నక్కల రాఘవ


మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం

## పేదల పొట్ట కొట్టేందుకే సవరణ

**ప్రజాశక్తి - బాపట్ల**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే ఉపాధి హామీ పథకం పేరు మార్చేశారని కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం అన్నా రు. కాంగ్రెస్ నాయకులు గంటా అంజిబాబు నివా సంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకా న్ని నిర్వీర్యం చేసేందుకే బిజెపి పేరు మార్చిం దని అన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపి కుట్రలను సమర్ధిస్తున్నాయని ఆరోపించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ఈ విధానాలపై పోరాడుతుందన్నారు. సమావేశంలో బక్కా రోశయ్య, దోనేపూడి రవి, చింతా బాబురావు, ఎస్‌వీఆర్ కుమార్, శీలం సాగర్, శంకరరెడ్డి పాల్గొన్నారు.

యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, ఉదయ్ కుమార్

## యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి - పామూరు**

యుటిఎఫ్ మండల నూతన కమిటీ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఎన్నికల పరిశీలకులు షేక్ ఖాజా హుస్సేన్ తెలిపారు. గౌరవ అధ్యక్షులు కేతు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు మార్పిని రామారావు, ప్రధాన కార్యదర్శి డోల ఉదయ్ కుమార్, సహాధ్యక్షులు ఎం సురేష్, బివి లక్ష్మి, కోశాధికారి వి శ్రీనివాసులు ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వేణుగోపాలరావు

## మానసిక ఆరోగ్యంపై అవగాహన

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లోని బిసి సంక్షేమ బాలుర వసతి గృహంలో మానసిక ఆరోగ్యంపై ఆదివారం వార్డెన్ జాలాది డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ స్థిరత్వాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కెరీర్ గైడెన్స్, మానసిక ఆరోగ్య కౌన్సిలర్ బి వేణుగోపాలరావు విద్యార్థులకు మానసిక ఒత్తిడిని సానుకూలంగా ఎదుర్కొనే మార్గాలపై వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

## వృద్ధురాలికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - బాపట్ల**

పట్టణంలో శారదాపురి కాలనీకి చెందిన కల్లకొల్లు వెంకట లక్ష్మి పక్షవాతంతో బాధపడుతున్నారు. ఆమెకు తమ వంతుగా ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు రూ5వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి జోగి సువర్ణరాజు, గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, బొగ్గవరపు శివ, పెద్దమల్లు శ్రీకాంత్, బండ్రెడ్డి అంకమ్మరావు, బీమా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి - పంగులూరు**

విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శీతాకాలం సందర్భంగా పేదలకు చలికి రక్షణగా నూలు దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు ఆదివారం పంపిణీ చేశారు. మండలంలోని రేణింగవరం లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ట్రస్ట్ యొక్క సేవా కార్యక్రమాలు ట్రస్ట్ అధ్యక్షులు రామకృష్ణ నిర్వహించారు. ట్రస్ట్ స్థాపించి రెండేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బంధువులు, మిత్రులు, దాతలు రూ.10వేల ఆర్థిక సాయం అందించడంతో అయ్యప్ప మాలదారులు, పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసులు, పంగులూరు మండల అధ్యక్షులు మచ్చు వెంకటేశ్వర్లు, ట్రస్ట్ ఉపాధ్యక్షులు కొండముది అంజనేయులు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపాటి నాగేంద్రప్రసాద్, కోశాధికారి రావినూతల శ్రీనివాస్ (సాఫ్ట్వేర్) పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

స్థానిక కెఎస్‌కె బాలికల కళాశాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు నక్క ఆనంద బాబు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కరస్పాండెంట్ కత్తెర సురేష్ కుమార్, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఎనీ క్రిస్టియన్ ఆలా, కళాశాల సిఇఒ డేవిడ్ యశ్వంత్, జడ్పిటిసి తిరువీధుల ఉదయ్ భాస్కర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మాజీ ఎంపీటీసీ యడ్ల జయశీలరావు, ప్రిన్సిపాల్ లక్ష్మీ సునీత, ఎం భాస్కర్, విక్టర్ బాబు పాల్గొన్నారు.

శిద్దా ప్రకాష్‌కు అభినందనలు తెలుపుతున్న శిద్దా రాఘవరావు

## శిద్దా ప్రకాష్‌కు అభినందనలు

**ప్రజాశక్తి -భీమకుర్తి**

శ్రీవాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా యాపిల్ గ్రానైట్స్ అధినేత శిద్దా సూర్య ప్రకాష్ రావు హైదరాబాదులోని శంషాబాద్ క్లాసిక్ వన్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు, రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్ పర్సన్ శిద్దా సుధీర్ కుమార్ పాల్గొని శిద్దా సూర్య ప్రకాష్ రావు జయశ్రీ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కష్ణ సాయి గ్రానైట్ అధినేతలు శిద్దా హనుమంతరావు, శిద్దా భరత్, శిద్దా పవన్ కుమార్,ఉదయ్,, శిద్దా నాగేశ్వరరావు, శివరాం, ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవీ క్లబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'స్పందన' విద్యార్థులకు అవార్డులు

**ప్రజాశక్తి - రాచర్ల**

మార్కాపురం డివిజన్ స్థాయిలో నిర్వహించిన అబాకస్ , వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయి పోటీలలో రాచర్ల స్పందన హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను చూపి 9 అవార్డులు సాధించారు. ఫిబ్రవరిలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి విజేతలను అభినందించారు.

## సైకిలింగ్‌తో ఇంధన పొదుపు

**ప్రజాశక్తి-పెద్ద దోర్నాల**

సైక్లింగ్‌తో ఇంధనం పొదుపు చేయవచ్చునని ఎస్ఐ వెంకట రమణయ్య తెలిపారు. సండే సైక్లింగ్ కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుంచి నటరాజ్ కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ దాసరి మోహన్, పోలీసు సిబ్బంది నాగేశ్వరరావు, నాగ శ్రీను, నారాయణ పాల్గొన్నారు.

## 'జార్జి'లో సెమీక్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-మార్కాపురం :** స్థానిక డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ కళాశాల సాంకేతిక సలహాదారు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. అందరి కృషి ఫలితంగా 'ఎ' గ్రేడ్‌తో పాటు అటానమస్ స్టేటస్ కళాశాలకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విటిపిఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.వెంకటరమణ, ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ ఖాశిం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్‌జరాజబాబు, డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య, నాక్ ఎవిఎ కెప్టెన్ అనిల్ పాల్గొన్నారు.

ట్రెక్కింగ్‌లో పోతినేని శ్రీనివాసరావు తదితరులు

## 'టు ఫిట్నెస్'ఆధ్వర్యంలో ట్రెక్కింగ్

**ప్రజాశక్తి -మద్దిపాడు :** ఒంగోలు నగరం మంగమూరు రోడ్డు లోని టు ఫిట్నెస్ జిమ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ట్రెక్కింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిట్నెస్ సెంటర్ నుంచి దాదాపు 150 మంది యరజర్లలోని కొండ వరకూ ట్రెక్కింగ్‌కి వెళ్లారు. ఈ ట్రెక్కింగ్‌లో టిడిపి సీనియర్ నాయకుడు పోతినేని శ్రీనివాసరావు, కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫిట్నెస్ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న ప్రతి ఒక్కరిని ప్రతి పండుగకు కుటుంబ సభ్యులతో కలిసి ఏదో ఒక ఈవెంట్‌ను నిర్వహకులు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

### ఆలిండియా మహాసభలను

# జయప్రదం చేయాలి : సిఐటియు

**ప్రజాశక్తి- జరుగుమల్లి**

విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి 2026 జనవరి 4 వరకూ నిర్వహిస్తున్న సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం కావాలని కోరుతూ మండల పరిధిలోనితుమాడు గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ లేబర్ కోడ్స్ కార్పొరేట్లకు అనుకూలమైనవని తెలిపారు. లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేసుపోగు మోజెస్, గడ్డం సాల్మన్, ఎం. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్ర ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# విద్యుత్‌ను పొదుపు చేద్దాం

**ప్రజాశక్తి - గిద్దలూరు**

ఓ యూనిట్ విద్యుత్ పొదుపు రెండు యూనిట్ల ఉత్పత్తితో సమానమని, ప్రతి ఒక్కరూ ఇంధనం పొదుపు చేసి భావితరాలకు వెలుగునిద్దామని డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ శేషగిరి తెలిపారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో విద్యుత్ పొదుపుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపు మనందరి సామాజిక బాధ్యత అని, విద్యుత్‌ను ఆదా చేస్తే విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లేనని తెలిపారు. అనంతరం ఇంధన పొదుపుపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ విద్యుత ఎఇ నారాయణ రెడ్డి, ముండ్లపాడు ఎఇ వెంకటేశ్వర్లు, రాచర్ల ఎఇ బాలగురవయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శేషగిరిరావు

# ప్రతి ఎకరాకు సాగునీరు : ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**ప్రజాశక్తి-తర్లుపాడు**

రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తాడివారిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. రైతులు రసాయనక ఎరువులు ఎక్కువగా వినియోగించడం వల్ల భూమితోపాటు, ప్రజల ఆరోగ్యాలు పాడై అనారోగ్యానికి గురవుతున్నారు. కార్యక్రమంలో ఎడిఎ బాలాజీ నాయక్, ఎఒ పి.జోత్స్నదేవి, దేవేందర్, టిడిపి నాయకులు మాలపాటి వెంకట్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి,కంచర్ల కాశయ్య, ఉడుముల చిన్నపరెడ్డి, రావి బాషపతి రెడ్డి, పుచ్చ నూతల గోపీనాథ్ చౌదరి, ఈర్ల వెంకటయ్య, మేకల అచ్చిరెడ్డి, మేకల వెంకట్ యాదవ్,కందుల చిట్టిబాబు, తిరుపతయ్య, తాడి చలమారెడ్డి, వేషపోగు జాన్, శాంతయ్య, వెన్న వెంకటరెడ్డి, పెద్దిరాజు తదితరులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి.

# విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండ మండలం మూలగుంటపాడులో అభ్యుదయ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ ట్రస్టు ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే ఆదివారం నిర్వహించారు. ఎస్.ఈశ్వరయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.హరిబాబు, డాక్టర్ స్వర్ణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్లకు ఆరోగ్య పై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల గురించి వివరించారు. అనంతరం సీనియర్ విశ్రాంత ఉద్యోగులు యలమంద, ఎన్.పిచ్చమ్మ, ఆర్.వెంకటేశ్వర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి సూర్య చంద్రశేఖర్‌రెడ్డి, కోటపాటి నారాయణ, టి.రామ్మూర్తి, తన్నీరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ట్రస్టు సభ్యులు

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి స్వామి

## ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-టంగుటూరు**

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామంలో ప్రజాశక్తి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రజల పక్షం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, టంగుటూరు మండల మాజీ అధ్యక్షుడు కామని విజయకుమార్, టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పేర్ని నానికి సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**ప్రజాశక్తి పెద్దదోర్నాల**

మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబ సమేతంగా నలమల అడవి ప్రాంతంలో వెలిసియున్న ఇష్టకామేశ్వరి దేవాలయానికి వెళ్తూ మార్గమధ్యలో దోర్నాలోని ఏపీ టూరిజం కార్యాలయం ఆగారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటి పర్తిప్రతి చంద్రశేఖర్ పేర్నినానికి మర్యాదపూరకంగా కలిసి బొకే అందజేసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పేర్ని నాని ఇష్టకామేశ్వరి ఆలయానికి వెళ్లారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు

## స్టడీ మెటీరియల్ అందజేత

**ప్రజాశక్తి- శింగరాయకొండ**

మండల పరిధిలోని మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన మోడల్ పేపర్లను అందజేశారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మరియు కుటుంబ సంక్షేమ పథక కార్యదర్శి జే.కేశవ రాజు , కెవి.లక్ష్మి ఆధ్వర్యంలో ఉచితం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కె.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు యకోబు, కిరణ్ కుమార్, భాస్కర్, రామారావు, ప్రభాకరరావు, గాయత్రి, భవాని పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

**ప్రజాశక్తి- జరుగుమల్లి**

జరుగుమల్లిలోని బీసీ బాలికల వసతి గృహంలో మూఢనమ్మకాల నిర్మూలన- విజ్ఞాన అవగాహనపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన దర్శిని రాష్ట్ర కార్యదర్శి తేజ మాట్లాడుతూ చేతబడి, భాణామతి, మాయలు- మంత్రాలు, గ్రహదోష నివారణ పేరిట జరిగే మోసం, మూఢనమ్మకాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక, ఆర్థిక ఇబ్బందులను ఉదాహరణలతో వివరించారు. మంత్రాలు -అద్భుతాలు వెనుక దాగి ఉన్న సాధారణ శాస్త్రీయ సూత్రాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా చూపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని ప్రతినిధి చందు, ఎన్. సురేంద్ర, తేజ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవం

**ప్రజాశక్తి - రేపల్లె**

మౌంట్ ఫోర్ట్ పాఠశాల్లో వార్షిక క్రీడా దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఎంపిడిఒ రవి బాబు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ జెండా ఎగురవేశారు. విద్యార్థుల క్రీడలు, నృత్యాలు అందరిని ఆకర్షించాయి. తరగతుల వారీగా క్రీడా నృత్యాలు ప్రదర్శించారు. ఈ విద్యా సంవత్సరం వివిధ రంగాల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందజేశారు. ఫాదర్ క్రాంతి, పూర్వ విద్యార్థిని వి రమ్య, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న మహిళలు జయమ్మ, వీణమ్మ

## భూ వివాదంతో మహిళలపై దాడి

**ప్రజాశక్తి - పీసీపల్లి**

ఇంట్లో ఉన్న మహిళలపై దాడి చేసి గాయపర్చిన సంఘటన మండలంలోని గుంటూరు లింగన్నపాలెంలో జరిగింది. దాయాదుల మధ్య భూ సమస్యలున్న నేపథ్యంలో మహిళలపై దాడి సంఘటన చోటుచేసు కుంది. బొమ్ము దత్తాత్రేయుడు బొమ్ము అంజిరెడ్డి దయాదులు. వీరికి గత కొన్నేళ్లుగా భూ వివాదం ఉంది. ఈ నేపథ్యంలో బొమ్ము దత్తాత్రేయుడు ఇంట్లో వుంటున్న వృద్ధురాలైన తల్లి జయమ్మ, దత్తాత్రేయుడు సోదరి ఇరగల వీణమ్మ లింగన్నపాలెంలో ఉంటూ పాడిపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. బొమ్ము అంజిరెడ్డి సోదరి మంద ఆదెమ్మ వారి కుటుంబ సభ్యులు తరచుగా గొడవపడేవారు. దత్తాత్రేయుడు బోరు మోటర్ ఏర్పాటు చేసుకొని గడ్డి పెంచుతున్న పొలంలో మందా ఆదెమ్మ మేకలు మేపుతుండేది. గతంలో మోటార్‌కున్న స్టార్టర్ తీసుకుపోయారు. అందువలన పచ్చిగడ్డి ఎండిపోయి పశు వులకు పచ్చిగడ్డి లేక ఇబ్బంది పడేవారు. గత కొంతకాలంగా మోటారు ఏర్పాటు చేసుకొని గడ్డి పెంచుకున్న పొలంలో ఇబ్బంది పెట్టేవారు. ఈనెల 13న మందా ఆదెమ్మ, ఇరగల వీణమ్మకు గొడవ జరిగింది. 14న ఉదయం మందాఆదెమ్మ కొడుకు, కోడలు మహేంద్ర, రమా ఆదేమ్మ, సోదరుడు బొమ్ము అంజిరెడ్డి, సుజాత, ఆదేమ్మ బంధువులు, వీణమ్మ ఇంట్లో ఉన్న వృద్ధురాలైన బొమ్ము జయమ్మ, కుమార్తె వీణమ్మపై మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచినట్లు పోలీసు స్టేషన్‌లో వీరమ్మ ఫిర్యాదు చేశారు. జయమ్మ, వినమ్మకు తీవ్ర గాయాలు కావటంతో 108 వాహనంలో కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. బాధితురాల ఫిర్యాదు మేరకు ఎస్సై జి కోటయ్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కృష్ణా పశ్చిమ డెల్టా చివరి భూములకు సాగునీరు

**ప్రజాశక్తి - కారంచేడు**

కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని కొమ్మమూరు ప్రధాన కాలువ 109.4 కిలోమీటర్ల వద్ద ట్రైలాండ్ ప్రాంతానికి ఆదివారం సాగునీరు విడుదల చేశారు. ఎండిపోతున్న వరి పంట కాపాడేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో అధికార యంత్రాంగం అత్యవసర ప్రాతిపదికన కొమ్మమూరు కాలువ ద్వారా నీటిని విడుదల చేసిందని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ నీటి విడుదలతో చినగంజాం మండలం గొల్లపాలెం పరిధిలోని కొమ్మమూరు కాలువ టెయిల్ ఎండ్ ఆయకట్టు ప్రాంతాల్లోని చివరి భూములకు సాగునీరు అందింది. ఏలూరి కృషిపట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విజయవంతంగా పల్స్ పోలియో

**ప్రజాశక్తి - బాపట్ల**

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో నిర్లక్ష్యం చేయొద్దని శాసన సభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని 3వ వార్డు రెళ్లికాలని పాఠశాల, 7వ వార్డు శారదాపురి కాలనీ, పిహెచ్‌సిలో పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఒ ఎస్ విజయమ్మ, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, గిరిజారాణి పాల్గొన్నారు.

**చీరాల :** రోటరీ క్లబ్ సభ్యులు స్థానిక రైల్వే స్టేషన్ నందు చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వైద్య సిబ్బందితో కలిసి వేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, సెక్రటరీ తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, డాక్టర్ ఐ బాబూరావు, సుభాషిణి, స్వామి, రాఘవయ్య, డివి సురేష్, రమేష్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, ఆంజనేయులు, పుల్లయ్య నాయుడు, సురేష్ బాబు, కృష్ణమూర్తి, హేమంత్ కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**వెలిగండ్ల :** పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**పంగులూరు :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం దగ్గర పల్స్ పోలియో చుక్కలు ఐదేళ్లలోపు పిల్లలందరికీ వేశారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు, సిపిఎం నాయకులు నాగబోయిన రంగారావు, ఎఎన్ఎం వి ఎస్తేరు రాణి, కె సరోజిని, ఆశ వర్కర్లు ఎస్ అంజమ్మ, జె సంధ్య, రమేష్ బాబు, గుడిపూడి రామారావు, బి చౌదరిబాబు పాల్గొన్నారు.

**మార్టూరు :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మండలంలోని కొలలపూడి సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ తెలిపారు. పల్స్ పోలియో సందర్భంగా గ్రామంలో చిన్నారులకు వైద్య సిబ్బంది గాయత్రీ, రాజ్యలక్ష్మి, సుధ పోలియో చుక్కలు వేశారు.

**పీసీపల్లి :** మండలంలో 3234 మందికి పోలియో చుక్కలు వేసినట్లు స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్ యషిత, డాక్టర్ మంజుల తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జివి కృష్ణారావు పాల్గొన్నారు.

**కొల్లూరు :** మండలంలోని తోకలవానిపాలెంలో సర్పంచ్ టి కృష్ణమోహన్ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త కె హేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**భట్టిప్రోలు :** మండలంలోని పెదపులివర్రు ఆరోగ్య ఉప కేంద్రంలో ఎంపిపి డివి లలితకుమారి పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు. ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, వెల్లటూరు పిహెచ్‌సి డాక్టర్ అబ్రహం లింకన్, నాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

**పర్చూరు :** స్థానిక బొమ్మల సెంటర్, బస్టాండు, వివిధ పాఠశాలల్లో రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ సాదిక్, ఎం ప్రదీప్ కుమార్, సుబ్రహ్మణ్యం, రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, పంబి సదానంద రెడ్డి, కొల్లా నరేంద్ర కుమార్, నాగబడి సుబ్బారావు, పోలిశెట్టి చంద్ర శేఖరరావు, కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కారుమూడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేస్తున్న బాపట్ల ఎంఎల్ఎ నరేంద్రవర్మ

**నిజాంపట్నం :** మండలంలోని కూచినపూడిలో తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర పాల్గొన్నారు.

**బల్లికురవ :** మండలంలో 98శాతం పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ రవితేజ, రసమీజ్‌అహ్మద్ తెలిపారు. బల్లికురవలో సర్పంచ్ అంజిబాబు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.

**కనిగిరి :** ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయన పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియర్శ నంద, డాక్టర్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

**యద్దనపూడి :** మండలంలో 2600 మంది పిల్లలు ఉండగా 2366 మందికి తొలిరోజు పోలియో చుక్కలు వేసినట్లు పిహెచ్‌సి డాక్టర్ శ్రీహర్ష తెలిపారు. మిగిలిన వారికి ఆరోగ్య సిబ్బంది ఇళ్లకు వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

**రేపల్లె :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని సిడిపిఒ సుచిత్ర అన్నారు. అంగనవాడీ సెంటర్లలోని ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. మెడికల్ ఆఫీసర్ నథిక్, హెల్త్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, హిమబిందు, రాధిక పాల్గొన్నారు.

**దర్శి :** పల్స్‌పోలియో విజయవంతమైనట్లు చందలూరు పిహెచ్‌సి డాక్టర్ బ్లెస్సి తెలిపారు. స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యలు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రమేష్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డి సుజన, ఎల్‌పిసి ఓ బాలాజీ పాల్గొన్నారు.

**తాళ్ళూరు :** జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, వైఎస్ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర్‌రెడ్డి పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో 90శాతం పూర్తయినట్లు తెలిపారు. డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**కొనకనమిట్ల :** మండలంలోని కొనకనమిట్ల పిహెచ్‌సి పరిధిలో 90శాతం, గొట్లగట్టు పరిధిలో 98.1 శాతం పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ సురేఖ, హెచ్‌పి బాలయ్య తెలిపారు. హెచ్ఇఒ నారాయణరెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, జెడి రమేష్ పాల్గొన్నారు.

**సిఎస్ పురం :** మండలంలో 75శాతం పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ మురళి తెలిపారు. సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ పాల్గొన్నారు.

# జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకల్లో 'బూచేపల్లి'

**ప్రజాశక్తి - దర్శి**

మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అక్కడే కేకు కట్ చేసి జగన్మోహన్‌రెడ్డికి జెడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే వైసిపి జిల్లా అధ్యక్షు డు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి కార్యాలయం వద్ద అన్నదానం చేశారు. వెన్నపూస వెంకటరెడ్డి, చింత శ్రీనివాసరెడ్డి, ముత్తిరెడ్డి సాంబయ్య, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కెవి రెడ్డి, సద్ది పుల్లారెడ్డి, కొల్లా భాస్కర్, పానుగంటి కోటేశ్వరరావు, దేవదానం పాల్గొన్నారు.

**తాళ్ళూరు :** జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కేకు కట్ చేస్తున్న ఎంఎల్ఎ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, పులి ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గొల్లపాటి మోషే, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, యోగిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి కొండారెడ్డి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న దద్దాల నారాయణ, కదిరి

## వైసిపి ఆధ్వర్యంలో రక్తదానం

**ప్రజాశక్తి - వెలిగండ్ల**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసిపి నాయకులు ఆవుల తిరుపతిరెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదానం చేశారు. కార్యక్రమంలో రవి గుంటయ్య, సురపురెడ్డి వెంకటనారాయణ, గంగవరపు జయపాల్, షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

**కనిగిరి :** వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావులు కేక్ కట్ చేసి శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభి చారు. పేదలకు దుస్తులు, తోపుడుబండ్లు పంపిణీ చేశారు. చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, ఎస్‌వి గోవర్ధనరెడ్డి, మల్లెల యాకోబు, జి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, యేరువారిపల్లె సర్పంచి దమ్ము వెంకటయ్య పాల్గొన్నారు.

**సంతమాగులూరు :** వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. వైసిపి నాయకులు గడ్డం సుబ్బారెడ్డి, గడ్డం నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసిపి కన్వీనర్ వూట్ల నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, ఓ కోటిరెడ్డి, ముసలారెడ్డి పాల్గొన్నారు.

**వెలిగండ్ల :** మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతరెడ్డి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వెలిగండ్ల, నాగులవరం, జిల్లపాలెం పంచాయతీలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైసిపి కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచి శ్యామల కృష్ణారెడ్డి, తాతపూడి సురేష్ బాబు, చిలకల నారాయణరెడ్డి, సైకం వెంకటేశ్వర్‌రెడ్డి, దాదా సోమయ్య పాల్గొన్నారు.

**యద్దనపూడి :** వైసిపి కన్వీనర్ రావూరి వేణు బాబు ఆధ్వర్యంలో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఎంపీపీ తనయులు పులగం చందు, నల్లపనేని లక్ష్మీనారా యణ, షేక్ బుడే, యన్నం శ్రీను, పోలూరు, జాగర్లమూడి అధ్యక్షులు దొడ్డా రవికుమార్, నక్కా, పోతిరెడ్డి, బొందు ప్రకాష్, అరే హరిబాబురెడ్డి, సుభాష్, కవల అఖిల్ బాబు, అమర్, జె విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**చెరుకుపల్లి :** వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసిపి రేపల్లె ఇన్చార్జి డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. చౌటూరి రమేష్, చినిగే సువర్ణరాజు, అమర్తలూరి ఆనంద్ ప్రసాద్, కట్టుపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

**మేదరమెట్ల :** రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి గృహంలో వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైసిపి అద్దంకి ఇన్చార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ కేకు కట్ చేశారు. కోయి అంకారావు, మన్నే మధుసూదనరావు, మన్నే శ్రీనివాసరావు, పేరం నాగలక్ష్మి, బొనిగల ఎలిసెమ్మ, మెదరమెట్ల కరుణాకర్ రావు, పాలపర్తి శ్రీధర్ పాల్గొన్నారు.

**కొనకనమిట్ల :** జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు మోరా శంకర్‌రెడ్డి, జెడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, చిన్నరికట్ల మాజీ సొసైటి అధ్యక్షులు ఉడుముల కాశిరెడ్డి, నాగం ప్రసాద్, కెవి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ గోనుగుంట్ల శ్రీనివాసులు, పోలసాని నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నాగం బాలగురయ్య పాల్గొన్నారు.

**సిఎస్ పురం :** మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ కదిరి బాబురావు హాజరై కేకును కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భువనగిరి వెంకటయ్య, ఉప్పలపాడు సర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు. చెన్నైలో షోపింగ్, నెల్లూరులోని ఫాతిమా అనాధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలకి పండ్లు పంపిణీ చేశారు. మితికేల వరుణ్‌కుమార్, పులి రామచంద్రారెడ్డి, పులి మాల్యాద్రిరెడ్డి, ఎస్సీరెడ్డి, డాన్ శీను, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ

## కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**ప్రజాశక్తి-దర్శి**

పట్టణంలోని కురిచేడు రోడ్డులో ఉన్న పిటిఎస్ కళ్యాణ మండపంలో హమాలి వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభ ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోటంశెట్టి హనుమంతరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగాఏఐటియుసి జిల్లఆ ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల పోరాటాల ఫలితంగా 44కార్మిక చట్టాలను సాధించుకుంటే కేంద్ర ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని అన్నారు. వీటివల్ల కార్మికులు హక్కులు, రాయితీలు కోల్పోయి బానిసలుగా మారే పరిస్థితి వస్తుందని అన్నారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సభ ప్రాంగణంలో జండా ఆవిష్కరణను చేశారు. కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుభానినాయుడు, ఎఐటీయూసీ ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు, సింగరకొండ శ్రీనివాసరావు, పి ప్రభాకర్, జీవి సుబ్బయ్య, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజి యాదవ్, సిహెచ్ అరుణ, సిహెచ్ గురుమూర్తి, సుంకర అంజిరెడ్డి, కె బాలయ్య, కల్లూరు పెద్దఅంజి, బిజ్జాల శ్రీనివాసరావు, వెంకట్రావు శ్రీనివాసరావు, ఆవుల చిన్న బిక్షాలు, జి బాలరాజు, మారెడ్డి చెన్నయ్య పాల్గొన్నారు.

శిబిరంలో వైద్య సేవలు అందించిన డాక్టర్లు

## పేదలకు ఉచిత వైద్య సేవలు

**ప్రజాశక్తి - కర్లపాలెం**

పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిజమైన సంతృప్తి ఉందని యజ్ఞ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ అన్నారు. మండలంలోని పెద్ద గొల్లపాలెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. శిబిరంలో మాధవి బెల్లంకొండ, టి పవన్ కుమార్, ఉపేంద్ర చౌదరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయబ రసూల్

## మధ్యంతర భృతి చెల్లించాలి

**ప్రజాశక్తి - కనిగిరి**

12వ పిఆర్సి కమిటీ నిమించి 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ అధ్యక్షతన జరిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాటు పెండింగులో ఉన్న పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్‌లో కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల గ్రాట్యుటీ లీవ్ ఎన్‌క్యాష్మెంట్, జిఐఎస్ బిల్లులు చెల్లించాలని కోరారు. సమావేశంలో ఎ హజరత్‌రెడ్డి, కె రామ్మోహన్, తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్ బాబు, మేకల శ్రీనివాసులు, మచ్చ ప్రసాద్, షేక్ హుస్సేన్ బాషా, పొట్టేండ్ల మాలకొండయ్య, షేక్ హమ్మద్, హేమంత్ కుమార్, పి గోపాలకృష్ణ, పెన్నా వెంకటేశ్వర్లు, దండే శ్రీనివాసులు, పాకల శ్రీనివాసులు, కెవి భాస్కరరెడ్డి, జి రామక్రిష్ణ , బత్తుల రవీంద్ర పాల్గొన్నారు.

# రాగిమనిపల్లి గ్రామసభ రసాభస

**ప్రజాశక్తి - కనిగిరి**

గ్రామసభలో వాదులాడుకుంటున్న ఇరువర్గాలు

బొమ్మిరెడ్డిపల్లి పంచాయతీ విభజన ప్రతిపాదనపై అధికారులు నిర్వహించిన గ్రామసభ ఆదివారం ఉద్రిక్తతకు దారి తీసింది. పంచాయతీ పరిధిలోని రాగిమనిపల్లి, గుండ్లపాలెం గ్రామాలు విడదీసి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలన్న అంశంపై రాగిమని పల్లిలో గ్రామసభ ఆదివారం నిర్వహించారు. రాగిమని పల్లి, గుండ్లపాలెం గ్రామాల ప్రజలు పంచాయతీ విభజన కోరుతూ ఎంపిడిఒకు వినతి పత్రం అందజే యగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఒ అబ్దుల్ ఖాదర్ గ్రామసభ నిర్వహించారు. అయితే పంచాయతీ లో మిగిలిన గ్రామాలకు చెందిన కొందరు, రాగిమాని పల్లి, గుండ్లపాలెంకు చెందిన కొందరు విభజనను వ్యతిరేకిస్తూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఒక వర్గం విభజనకు అనుకూలంగా, మరో వర్గం విభజనకు వీలు లేదంటూ వాదించడంతో సభలో ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడం తో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ఈ గ్రామసభకు 126 మంది హాజరైనట్లు ఎంపిడిఒ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే సభ నిర్వహించామని తెలిపారు. పంచాయతీ విభజనపై తుది నిర్ణయం తీసుకునే అధికారం తమకు లేదని, ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వానికి పంపించడమే తమ బాధ్యతని తెలిపారు. పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాశక్తి - కనిగిరి**

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల్లో 1981 – 82లో 43ఏళ్ల క్రితం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. వివిధ స్థాయిల్లో ఉన్న వారు అందరూ హాజరయ్యారు. అప్పటి మధుర స్మృతులు గుర్తు చేసుకున్నారు. గురువులు, స్నేహితులతో గడిపిన జ్ఞాపకాలతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదివిన బడి, పరిసరాలు చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. దీంతో సందడి వాతావరణం నెలకొంది. క్రమం తప్పకుండా ఇలాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకొని సామాజిక సేవ చేయాలని అన్నారు. తమతోటి చదివి అకాల మరణం పొందిన నలుగురు స్నేహితులు తాళ్ళూరి రమేష్ బాబు, అచ్చాల అది నరసారెడ్డి, పేరూరి సత్యనారాయణ, పద్మనాభుని సుబ్రహ్మణ్యం, సింగంరెడ్డి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు జగన్నాధం, పి లక్ష్మయ్యకు నివాళులర్పించారు. ప్రస్తుతం 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు స్టడీ మెటీరిల్ అందజేశారు. పాఠశాలకు పూర్వ విద్యార్థి హెంపాడు ఎంపీడీఓ రంగ సుబ్బారాయుడు మైకు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఏటా పాఠశాలకు పూర్వ విద్యార్థులుగా సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు.

# లోపభూయిష్టంగా విద్యా ప్రణాళిక

**ప్రజాశక్తి - బాపట్ల**

విద్యా శాఖ పదోతరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న 100 రోజులు ప్రణాళిక లోపభూయిష్టంగా ఉందని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అన్నారు. ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ల్లో అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళిక ఆదివారాలు, పండుగ సెలవు దినాల్లో సైతం విద్యార్థులు, ఉపాధ్యాయులు విశ్రాంతి లేకుండా పనిచేయించడంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. స్వేచ్ఛగా విద్య అభ్యసించినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని అన్నారు. విద్యా వేత్తలు అభిప్రాయపడుతుంటే అందుకు భిన్నంగా అవిశ్రాం తంగా చదవడం, మార్కులే కొలమానంగా విద్యా శాఖాధికారుల తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు. ప్రతి రోజు సాయంత్రం 5గంటలకు పరీక్ష పెట్టి మరుసటి రోజు ఉదయం 10 గంటల కల్లా మార్కులు అప్లోడ్ చేయాలనడం శోచనీయం అన్నారు. అప్లోడ్ చేయడం లోనెట్వర్క్ సరిగా లేకపోతే పనిచేయడం మరింత కష్టమన్నారు. 100 మంది 10వ తరగతి విద్యార్థులు ఉంటే పేపర్లు కలెక్ట్ చేసి ఆన్లైన్లో అప్లై చేయడం కష్టంతో కొడుకుందని, ఏ ఒక్క విద్యార్థి ఫెయిలైన, మార్కులు తగ్గినా ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని వెబెక్స్ సమావేశాల్లో బెదిరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, పివి నాగరాజు, నూరుబాషా సుభాని, గుగ్గిలం ఉదయ శంకర్, డివి సుబ్బారావు, వంకా ప్రభాకరరావు, తోట శివయ్య, శివాంజనేయులు, ఎవి నారాయణ, బుజ్జిబాబు, ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

విద్యార్థులకు స్టేషనరీ వస్తువులు అందజేస్తున్న అశోక్

వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని టిఎం రావు ఉన్నత పాఠశాల బిసి వసతి గృహంలోని 30 మంది విద్యార్థులకు పరుపులు, స్టేషనరీని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. వైసిపి కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, న్యాయవాది ఉన్నవ చంద్రశేఖర్, పెట్ల కిరణ్ కుమార్ సహకారంతో పరుపులు, నోట్ బుక్స్, పెన్నులు, స్కేల్, రబ్బరుతో పాటు పండ్లు పంచిపెట్టారు.

**అమృతలూరు :** మండలంలోని మూల్పూరులో మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా రచ్చబండ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు తనయుడు గౌతమ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ మూల్పూరు జయశ్రీ,, రాంబాబు పాల్గొన్నారు.

**ఇంకొల్లు :** మాజీ సిఎం జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక స్థూపం సెంటర్లో వైసిపి ఇన్‌ఛార్జి గాద మధుసూదనరెడ్డి కట్ చేసి పంచిపెట్టారు.

**చిన్నగంజాం :** మాజీ సిఎం జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని గొనసపూడిలో కేకు కట్ చేశారు.

క్రీడలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

## ఆటలు ఐక్యత పెంపొందిస్తాయి

**ప్రజాశక్తి - కనిగిరి**

ఆటలు ఐకమత్యాన్ని పెంపొందించడంతోపాటు శారీరిక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో పోతిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా నిర్వహించ తలపెట్టిన నియోజకవర్గస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆయన ఆదివారం ప్రారంభించారు. ఆయన క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి పాల్గొన్నారు.

పురస్కారం అందజేస్తున్న దృశ్యం

## కళా పురస్కారాలు అందజేత

**ప్రజాశక్తి - అద్దంకి**

పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విస్తృత కళాపురస్కారాలు పట్టణంలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో ఆదివారం అందజేశారు. పద్యకవి, రంగస్థల, సినిమా నటులు, గాయకులు, అధ్యాపకులైన అక్కిరాజు సుందరరామకృష్ణకు పురస్కారం ప్రదానం చేశారు. సభకు వారణాసి రఘురామశర్మ అధ్యక్షత వహించారు. పురస్కారాన్ని పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, శైలజ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ యు దేవపాలన, పోలూరి వెంకట శివరామ ప్రసాదరావు, ఎం కృష్ణ కిషోర్, కెవి పోలిరెడ్డి, కె పాపారావు, మలాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్నదృశ్యం

## పిల్లలకు దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

క్రిస్మస్ సందర్భంగా న్యూ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరిజనవాడ పిల్లలకు ఆదివారం దుస్తుల పంపిణి చేశారు. న్యూ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ గుండాల రవి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి గుండాల మోహనరావు, గుండాల దానియేలు, కంచెర్ల సుధాకరరావు పాల్గొన్నారు.

**ఇంకొల్లు :** మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి స్వగ్రామమైన పావులూరులో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి పాల్గొని క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచి లూధియా, సంఘ పెద్దలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కదిరి బాబూరావు పరామర్శ

**ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్**

సిఎస్‌పురం గ్రామానికి చెందిన సంగిశెట్టి వెంగమ్మ అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు కదిరి బాబురావు సిఎస్‌పురం వచ్చి వెంగమ్మ కుమారుడు సంగిశెట్టి శ్రీనివాసులు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అండగా ఉంటామని చెప్పారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ తెలిపారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక బాపట్ల పట్టణం రైల్వే పేట ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రిబ్బన్ కత్తిరించి కలెక్టర్ ప్రారంభించారు. చిన్నారులకు ఆయనే స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పోలియోను బాపట్ల జిల్లా నుంచి తరిమి వేయాలని కలెక్టర్ చెప్పారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం జయప్రదంగా సాగితే దేశంలో ఎక్కడా

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ వినోద్

పోలియో లేకుండా అంతం చేయవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,315 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1.45 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**కలెక్టర్ కుమారునికి పల్స్ పోలియో చుక్కలు**

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు ఆదివారం చేరుకున్నారు. కలెక్టర్, ఆయన సతీమణి భూమిక చంద్రలాలీ కలిసి ఆయన కుమారుడు బెవిన్ కిరాయుకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించారు. ఇలాగే ప్రతి పిల్లవాడికి తల్లిదండ్రులు ఇద్దరూ కలిసి వెళ్లి పోలియో చుక్కల మందు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్‌డిఒ పి గ్లోరియా, ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, తహశీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలుసిటీ

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఒంగోలు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అక్కడ అనంతరం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను గుర్తు చేస్తూ నాయకులు ప్రసంగించారు. భవిష్యత్తులో మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదెన్న, పీడీసీసీబీ మాజీ ఛైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, బొట్ల

కేక్ కట్ చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వెంకాయమ్మ

రామారావు, నగర అధ్యక్షులు కఠారి శంకరరావు, బిసి విభాగం అధ్యక్షులు బొట్ల రామారావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నగరకంటి శ్రీనివాసరావు, గౌడ విభాగం జిల్లా అధ్యక్షులు తాతా నరసింహగౌడ్, జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**సంతనూతలపాడు:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన సంతనూతలపాడులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అధ్యక్షత వహించగా, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేరుగు నాగార్జున, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, సంతనూతలపాడు నియోజక వర్గ పరిశీలకులు బొట్ల రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సానిక పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా బర్త్ డే కేక్‌ను కట్ చేశారు.

## నాణ్యమైన మాంస ఉత్పత్తులను అందించడమే లక్ష్యం..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర మీట్ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు అన్నారు. ఆదివారం ఉదయం పశు సంవర్ధక శాఖ జెడి బి వేణుగోపాల్‌తో కలిసి బాపట్ల పట్టణంలోని మార్కెట్ రోడ్డు, బీచ్ రోడ్డు, పాత బస్టాండ్ రోడ్డులో మాంస విక్రయ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మాంస ఉత్పత్తులను అందించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఏపీ మాంసం అభివృద్ధి కార్పొరేషన్ సిబ్బంది, పశు సంవర్ధక జేడీ బి వేణుగోపాల్, మున్సిపల్ వెటర్నరీ డాక్టర్ శివారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్, కరుణ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు ఎంపీ అభినందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటరీ అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అభినందనలు తెలియజేశారు. ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యే ఉగ్రకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

# మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- కేన్సర్ బాధితులను గుర్తించేందుకు పరీక్షలు
- స్కానింగ్ సెంటర్లపై నిఘా
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్ విజయమ్మ

డాక్టర్ ఎస్ విజయమ్మ

ముఖాముఖి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలే లక్ష్యంగా జిల్లాలోని వైద్య బృందంతో సమిష్టి కృషి చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత గర్భిణులకు ఉత్తమ వైద్య సేవలు అందించడం, అర్హులైన వారందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు, కాన్సర్ నివారణ కోసం స్క్రీనింగ్ క్యాంపులు, మెంటల్ హెల్త్ సర్వే, డిజిటల్ హెల్త్ రిజిస్టర్లు, ప్రధానమంత్రి వయో వందన యోజన పథకం అమలు తదితర అంశాలపై జిల్లా ప్రజలకు అందిస్తున్న వైద్య ఆరోగ్య సేవల గురించి డాక్టర్ విజయమ్మ ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆమె మాటల్లోనే..

బాపట్ల జిల్లాలోని 25 మండలాల పరిధిలో 43 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 94 మంది వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. జిల్లాలో 12 అర్బన్ హెల్త్ సెంటర్లు, 8 హెల్త్ కమ్యూనిటీ సెంటర్లు, 363 హెల్త్ వెల్నెస్ కేంద్రాలు ఉన్నాయి. జిల్లాలో 104 వాహనాలు 32 ఉండగా 108 వాహనాలు 16 ఉన్నాయి. తల్లీ బిడ్డ సంచార వాహనాలు 5 ఉన్నాయి. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. అన్ని వైద్యశాలల్లో డిజిటల్ హెల్త్ రిజిస్టర్లు రూపొందిస్తున్నారు. దీని ద్వారా సదరు రోగికి సంబంధించిన అన్ని ఆరోగ్య వివరాలు నిక్షిప్తం అయి ఉంటాయి. పిఎం వయో వందన యోజన పథకం ద్వారా పేదరికంతో సంబంధం లేకుండా 70 సంవత్సరాలు నిండిన అన్ని వర్గాల వారికి రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు లభిస్తాయి.

**గ్రామీణ ప్రాంత గర్భిణులకు వైద్యసేవలు**

గ్రామీణ ప్రాంత గర్భిణులకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారాల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు చేపడుతున్నారు. ఇందుకు అనుగుణంగా గర్భిణులకు మెరుగైన సేవలు అందిస్తూ, పిహెచ్‌సిల్లో తగిన వైద్య సిబ్బంది ఉండేలా చర్యలతో పాటు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా అందుబాటులోకి తెచ్చారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పు అయ్యే విధంగా వారికి మొదటి నుంచి అవగాహన కల్పిస్తున్నారు. శిశు మరణాలు తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తల్లీ బిడ్డల సంరక్షణ సేవల కోసం వచ్చిన కిల్కారి కాల్ ద్వారా వారికి ఆరోగ్య సమాచారం అందిస్తారు.

**క్యాన్సర్ బాధితులను తొలిదశలోనే గుర్తించేందుకు పరీక్షలు**

క్యాన్సర్ వ్యాధి మీద అవగాహన లేకపోవటంతో ఎక్కువ మంది మృత్యువాత పడుతున్నారు. క్యాన్సర్ వ్యాధిని సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే ఆ వ్యాధి నుంచి బయటపడే అవకాశం ఉంది. ఇందుకోసం ఆరోగ్య కేంద్రాల్లో క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ బాధితులను తొలిదశలోనే గుర్తించి, చికిత్స అందించేందుకు బ్రెస్ట్, సర్వైకల్, ఓరల్ క్యాన్సర్ గుర్తించేందుకు క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వైద్య బృందాలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వైద్యాధికారులతో పాటు, ఏఎన్‌ఎంలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఈ క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆశ కార్యకర్తలు, ఎఎన్‌ఎమ్‌లు తమ పరిధిలోని గృహాలను సందర్శించి వారి కుటుంబాల్లోని వారి మెంటల్ హెల్త్ విషయమై సర్వేలు చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలకు వెళ్లి కౌన్సెలింగ్‌లు ఇస్తున్నారు.

**స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా**

చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి ఆడశిశువులను అర్థాంతరంగా కడతేరుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో స్కానింగ్ సెంటర్‌లపై నిరంతర నిఘా పెట్టారు. మొదటి కాన్పులో ఆడపిల్ల జన్మించి, రెండోసారి గర్భం దాల్చిన సమయంలో రెండో బిడ్డ ఆడపిల్ల అయితే స్కానింగ్ ద్వారా తెలుసుకుని అబార్షన్లు చేయిస్తున్నట్లు సమాచారం. ఇలాంటివి జరుగకుండా స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టారు. ఆకస్మిక తనిఖీలు చేయడం, డెకాయ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సిల పరిధిలో మొదటిసారి ఆడపిల్ల పుట్టి రెండోసారి గర్భం దాల్చిన వారిపై నిరంతర పర్యవేక్షణ జరిపి లింగ వివక్ష చర్యలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. స్త్రీ పురుష నిష్పత్తిని సమానం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేసి దోమల, లార్వాల నివారణ కోసం తగిన చర్యలు తీసుకుంటున్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నివారణలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ద్వారా తగిన ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

**స్క్రబ్ టైఫస్ లాంటి వ్యాధుల నివారణ పట్ల చర్యలు**

స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్నారు. స్క్రబ్ టైఫస్ అనే వ్యాధి పట్ల ప్రజలకు భయాందోళన అవసరం లేదు. ఇది కొత్త రకం వ్యాధి కాదని, ఇంతకుముందు నుంచే ఈ వ్యాధి ఉందని అన్నారు. ఈ వ్యాధి లక్షణాలు జ్వరం, తలనొప్పి. చిగ్గర్ మైట్ అనే చిన్న పురుగు కుట్టిన చోట నల్లటి పుండులాగా ఏర్పడుతుంది. జ్వరం, తలనొప్పి వస్తుంది. జ్వరం వచ్చిన మొదటి దశలోనే వైద్య సిబ్బందిని సంప్రదించి సకాలంలో చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుంది. ఈ వ్యాధి నిర్ధారణకు అవసరమైన పరీక్షలు, మందులు ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయి.

# ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

దుబాయిలో జరిగిన తెలుగువారి ఆత్మీయ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జీవితంపై రచించిన ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకాన్ని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు డిటి జనార్దన్, ప్రముఖ ప్రవాస భారతీయులు నల్లూరి వెంకట శేషయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, జనార్దన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ములని, తెలుగు జాతి ఉన్నన్నాళ్లు ఆయన బతికే ఉంటారని అన్నారు. మండలంలోని కెవి పాలెనికి చెందిన ప్రవాస భారతీయులు, నల్లూరి ఫౌండేషన్ అధినేత నల్లూరి వెంకట శేషయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, పోరాట పటిమతో జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

చంద్రబాబు నాయుడుకు వ్యాపార సంస్కర్త-2025 అవార్డు వచ్చిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్నార్తై, టిడిపి యుఏఈ అధ్యక్షులు విశ్వేశ్వర రావు మోతుకూరి, ఉపాధ్యక్షులు నిరంజన్ కాచర్ల, ప్రధాన కార్యదర్శి వాసు పొడిపి రెడ్డి, కోశాధికారి రాజా రవికిరణ్ కోడి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ ధారవనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్‌బాషా, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూదన్ తాళ్లూరి, మోహన్ మురళి పాల్గొన్నారు.

## ఒంగోలులో చోరీ..

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

శనివారం అర్ధరాత్రి ఒంగోలులోని సంతపేట సాయిబాబా గుడి పక్క వీధిలో పురాణం నరసింహమూర్తి అనే వ్యక్తి ఇంటిలో దొంగతనం జరిగింది. ఇంటి యజమాని పనిమీద హైదరాబాద్ వెళ్లిన సమయంలో దొంగలు తలుపు గొళ్లెం ఊడదీసి, ఇంటి లోపలికి ప్రవేశించారు. బెడ్ రూమ్‌లో ఉన్న బీరువా నుంచి 36 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగిలించి పరారీ అయ్యారు. ఇంటి యజమాని బంధువులు ఆదివారం ఉదయం దొంగతనం విషయం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఒంగోలు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# నెలాఖరులోపు 'ఆవాస్' సర్వే పూర్తి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలో ప్రధానమంత్రి అవాస్ యోజన గ్రామీణ పథకం క్రింద లబ్ధిదారుల ఎంపికకు నెలాఖరు లోగా సర్వే పూర్తి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీనివాస్ ప్రసాద్ ఆదివారం నాడు తెలిపారు. జిల్లాలో 38 మండలాల్లో 729 గ్రామ పంచాయతీల నుంచి బీపీఎల్ 41,706 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక వెరిఫికేషన్ ప్రక్రియ కీలక దశకు చేరినట్లు తెలిపారు. ఇందులో 50 శాతం అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఇ) హోదాలో వెరిఫికేషన్ పూర్తయినట్లు చెప్పారు. అనంతరం 2 శాతం గృహాలను మండల స్థాయిలో ఎంపీడీవోలు తమ లాగిన్‌లో క్రాస్ చెక్ చేయనున్నారు. తదుపరి దశలో 5 శాతం గృహాలను జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పరిశీలించి పూర్తి చేస్తారు. ఈ మొత్తం ప్రక్రియ అనంతరం తుది లబ్ధిదారుల జాబితాను ఈ నెలాఖరులోగా విడుదల చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.